

2లో

## కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే నా లక్ష్యం

- గూడూరి ఎరిక్షన్ బాబు


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 23 ఆదివారం సంపుటి : 29 సంచిక : 69


## ప్రజా సమస్యల పరిష్కారంలో

# అలసత్వం వద్దు

- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి 22) :

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించవద్దని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు. శనివారం ఉదయం గిద్దలూరు పట్టణం,గణేష్ నగర్,1,2,3,4 వార్డులకు చెందిన సచివాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయంలో స్టాఫ్ అటెండెన్స్, రిజిస్టర్ ను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది మొత్తం హాజరు అయ్యారా లేదా అని వాకబు చేశారు. ప్రజలు వారి అవసర నిమిత్తం సచివాలయం వచ్చినప్పుడు వారికి తగిన సూచనలుఇస్తూ వారి దరఖాస్తును సకాలంలో పరిష్కారం చేసి 2లో

## కార్యకర్తలు అందరూ క్షేత్రస్థాయిలో

# అప్రమత్తంగా పని చేయాలి

ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 22):

పట్టణంలోని జవహర్ నగర్ లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి క్యాంప్ ఆఫీసులో మార్కాపురం మండల కార్యకర్తల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తన శక్తి మేరకు పనిచేయాలని, నాయకులు దానికి తోడ్పాటు అందించాలని కార్యకర్తలను కోరారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి చోట విజయం సాధించాలని దానికి ఇప్పటినుంచే 2లో

# నీటి సంరక్షణ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి



- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి

అగ్ని న్యూస్,ఒంగోలు (మార్చి 22):

సమస్త జీవకోటికి నీరే ప్రాణాదారమని, జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘికసంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పిలుపు ఇచ్చారు శనివారం కొండపి నియోజక వర్గం సింగరాయకొండ మండలం కనుమళ్ళ గ్రామంలో నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫారం పాండ్ ( రైతువారి కుంట) కు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తో కలిసి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి భూమి పూజ చేసి, నీటి సంరక్షణ పై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి సింగరాయకొండలో రూ.2.30 లక్షలతో నిర్మించిన ఫారం పాండ్ ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతా ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలు లోని డ్వామా కార్యాలయంలో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, డ్వామా ఇరిగేషన్, భూగర్భ జల శాఖ ఆర్ డబ్ల్యూ ఎస్. శాఖల అధికారులు సమన్వయం తో జిల్లా లో నీటి సమస్య ఎక్కడ నెలకొని వున్నా ఆ సమస్యకు పరిష్కారం చూపేలా ఈ జల శక్తి కేంద్రం పని చేస్తుందన్నారు. దీనితో పాటు సింగరాయకొండ మండలం, కనుమల్ల గ్రామంలో ఫారం పాండ్ నిర్మాణానికి భూమి పూజ, అలాగే సింగరాయకొండలో నిర్మించిన ఫారం పాండ్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. వీటన్నిటి లక్ష్యం ఒక్కటేనని నీటిని సంరక్షించుకుంటూ ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకే విధంగా చర్యలు చేపట్టడం,నీటి వృధా కాకుండా చర్యలు తీసుకోవడమేనని మంత్రి అన్నారు. ప్రకాశం జిల్లా కరువు కాటకాలు ఎక్కువగా వున్న ప్రాంతమన్నారు. ఈ రోజు నీరు ఉంటేనే జీవకోటి మనుగడ సాధ్యమని ప్రజలంతా గుర్తించి జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. 2017-18 కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకనుమల్ల చెరువులో నీరు చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించి నీటి సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. తదుపరి నీటి సంరక్షణ కార్యక్రమాలు ఆగిపోవడం జరిగిందని, తిరిగి నీటి సంరక్షణ కార్యక్రమాలను చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. 2లో

## కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే నా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 22):పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ శ్రేణుల సమావేశంలోయర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సాధికార సారథులను (కెఎస్ఎస్ )ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారధి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారధి కృషి చేస్తారని ఎరిక్షన్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని, కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటానని ఎరిక్షన్ బాబు కేడర్ కు ధైర్యం అందించారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే లక్ష్యమని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పని చేయాలి

మొదటి పేజీ తరువాయి

సన్నద్ధం కావాలని కోరారు.ప్రతి గ్రామములో 60 ఓట్లకు ఒక కుటుంబ సాధికారిక సభ్యులను వచ్చే నాలుగు రోజుల్లో ఏర్పాటు చేసుకోవాలని ఇది ప్రతి ఒక్కరి కర్తవ్యమని కష్టపడి పనిచేసే వారిని కెఎస్ఎస్ సభ్యులుగా నియమించాలి అని కోరారు. అనంతరం స్కాన్ చేసి నియోజకవర్గం వ్యాప్తంగా మెంబెర్ షిప్ కార్డులు కార్యకర్తలకు పంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జవ్వాజి రామాంజుల రెడ్డి,కాకర్ల శ్రీనివాసులు,నాసర్ రెడ్డి, గంగరాజు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

మొదటి పేజీ తరువాయి

వారికీ అందచేసే విధంగా జవాబుదారీ తనంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎల్లప్పుడూఅందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి నిష్పక్షపాతంగా అర్హులకు లబ్ది జరిగే విధంగా కృషి చేయాలన్నారు.నియోజకవర్గంలో అన్నీ ప్రభుత్వ కార్యాలయాలను, సచివాలయాలను, తప్పనిసరిగా తనిఖీ చేస్తానని, ప్రజల నుంచి తనకు ఎటువంటి పిర్యాధులు అందిన శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా పాలనే లక్ష్యంగా పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## నీటి సంరక్షణ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం కర్నూల్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీలైనంత మేరకు రైతులను భాగస్వాములను చేసి ప్రతి రైతు పొలంలో ఫారం పాండ్ లను నిర్మించుకోనేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఎంతమంది రైతులు ఫారం పాండ్ నిర్మాణానికి ముందుకువస్తే అంతమందికి ఫారం పాండ్ నిర్మాణాలు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వం చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు.జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగంగా రానున్న 3,4 నెలల కాలంలో 30 వేల ఇంకుడు గుంతలు, అదే విధంగా 9,500 ఫారం పాండ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. వీటన్నిటిని 4 నెలల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రోజు సింగరాయకొండలో ప్రారంభించుకున్న ఫారం పాండ్ కు సంబంధించిన రైతు ఎంతో యాక్టివ్ గా ముందుకు వచ్చి ఫారం పాండ్ ను నిర్మించు కోవడంతో ఈ ఫారం పాండ్ సంబంధిత రైతుకు ఎంతో ఉపయోగంగా పడుతుందన్నారు. జిల్లాలోని ప్రతి రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని ఫారం పాండ్ లను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమాల్లో డ్వామా పిడి జోసఫ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నా కు రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ సన్మానం



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 22): వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీగా నియమితులైన దొడ్డ ప్రసాద్ రెడ్డి, శనివారం మాజీ ఎమ్మెల్యే,వైసీపీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అధినాయకత్వానికి రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీగా నియామకానికి సిఫారసు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. అనంతరం దొడ్డ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రాంబాబు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఓ పక్క చేతికి సెలైన్.... మరోపక్క ప్రజల నుంచి అర్జీల స్వీకరణ




అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 22): అనారోగ్యం తో ఒక పక్క సెలైన్ ఎక్కించుకుంటూనే మరోపక్క ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి. శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం ఉందని మూడు రోజుల క్రితమే ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటించింది. దీంతో కార్యక్రమం వాయిదా వేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారు అనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే కు ఆరోగ్యం బాగోలేకపోయినా కార్యక్రమంలో పాల్గొని అదే ఉత్సాహంతో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. దీంతో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పై పలువురు ప్రశంశలు కురిపిస్తున్నారు.

## 6 వ సంవత్సరంలోకి అడుగిడిన హెల్పింగ్ హ్యాండ్స్



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 22): మానవ సేవే మాధవ సేవగా భావించి నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మనం ఖర్చు పెట్టే ప్రతి రూపాయి పేదవాడి చెంతకు చేరాలనే ఆశయంతో దాతల సహకారంతో ప్రతిరోజు నిత్య భోజన సదుపాయం, నిత్యవసర సరుకుల పంపిణీ, రక్తదానం, ఆపరేషన్లకు ఆర్థిక చేయూత, మందుల పంపిణీ, అనాధలను వృద్ధులను ఆశ్రమంలో చేర్పించి వారికి అండగా ఉండుట వంటి అనేక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతూ లాక్ డౌన్ దగ్గర నుంచి నేటి వరకు హెల్పింగ్ హ్యాండ్స్ ఐదు సంవత్సరాలు (5) పూర్తిచేసుకుని ఆరవ (6) సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా ఇటువంటి మహోన్నతమైన సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఇలాగే నిత్యం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించినచో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య తెలియజేశారు.ఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందజేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు.

## కెజిబివి పాఠశాలలో దరఖాస్తుల స్వీకరణ



అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 22) : మండలం లోని కలుజువ్వలపాడు గ్రామంలో గల కస్తూరిభా పాఠశాలలో 2025-2026 ఆరవతరగతి, ఇంటర్ ఎంట్రన్స్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తునట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ మాలతిదేవి తెలిపారుఅలాగే 7, 8,9, ఇంటర్ సెకండ్ ఇయర్ మిగిలిన ఖాళీలకు ధరకాస్తులు స్వీకరిస్తునట్లు https://apkgbv. ApefssIn/ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. లేదా కస్తూరిభా పాఠశాల వద్ద వచ్చి ఆధార్, సంబంధిత తరగతి స్టడీప్రూఫ్స్ ఇస్తే ఇక్కడే నమోదు చేస్తామని ఆమె తెలిపారు.

## రహదారి భద్రతలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి





### - బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన జిల్లా ఎస్పీ దామోదర్

అగ్ని న్యూస్,ఒంగోలు (మార్చి 22): వాహన దారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పక పాటించాలని, డ్రైవర్లు వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి పరిమితమైన వేగంతో వెళ్ళాలని, రహదారి భద్రత సూత్రాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలు, యాత్రికులు ప్రతి ఒక్కరూ ప్రయాణ జాగ్రత్తలు పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సహనంతో ఉండి సురక్షితంగా, క్షేమంగా గమ్యాన్ని చేరాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కోరారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కు చెందిన విద్యార్థులు 45 మంది బాలురు, 43 మంది బాలికలు,11 మంది ఉపాధ్యాయులు సైన్స్ ఫెయిర్ నిమిత్తం 2025 మార్చి 19 న మచిలీపట్నం నుండి మూడు బస్సులలో బయలుదేరినారు.20 వ తేదీన చెన్నైలో లెదర్ టెక్నాలజీ కాలేజీ, 21 న తిరుపతిలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం,జూ పార్క్ పలు ప్రదేశాలను సందర్శించి, సైన్స్ ఫెయిర్ ముగించుకుని తిరుగు ప్రయాణంలో 21 న రాత్రి సుమారు 10 గంటలకు 3 బస్సులలో బయలుదేరిన విద్యార్థిలు ఏ పి16 టి సి 5700 నెంబర్ కలిగిన బస్సు ప్రకాశం జిల్లా ఎన్ హెచ్ 216 జాతీయ రహదారి తెల్లవారుజామున నాగులుప్పలపాడు ఉప్పుగుండూరు మధ్య ఆగిన ఉన్న లారీని ఢీకొంది. బస్సులో ప్రయాణిస్తున్న 12 మంది విద్యార్థులకు స్వల్ప రక్త గాయాలు అయ్యాయి. విద్యార్థులను 108 లో చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడి ఒంగోలు లోని రిమ్స్ హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతున్న 12 విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రకాశం జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, ప్రమాదం జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉండాలని, వారికీ ధైర్యం నింపి, వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆసుపత్రిలోని డాక్టర్లు తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే జిల్లా ఎస్పీ, విద్యార్థులతో మాట్లాడి, వారి తల్లిదండ్రుల వివరాలను తెలుసుకొని వారి ఫోన్ నెంబర్లకు తన ఫోన్ ద్వారా కాల్ చేసి మాట్లాడి, వీడియో కాల్ ద్వారా వారి పిల్లలతో మాట్లాడించారు. జరిగిన సంఘటన గురించి తెలియచేసి స్వల్ప గాయాలు తగిలాయని వాళ్ళ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలిపారు. జిల్లా ఎస్పీ, తల్లిదండ్రులతో కూడా మాట్లాడి స్వల్ప గాయాలు తగిలాయని ఆందోళన చెందవద్దన్నారు. మరొక బస్సులో విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానానికి పంపిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు ఫ్రూట్స్ అవసరాల నిమిత్తం ఉపాధ్యాయునికి నగదు కూడా అందజేశారు. పోలీసు శాఖ అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. జిల్లా ఎస్పి వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా అజయ్ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్సైలు శ్రీకాంత్ బాబు, అజయ్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## నాగెల్లముడుపు గ్రామ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 22) : తర్లుపాడు మండలం నాగెల్లముడుపు గ్రామ సర్పంచ్ తిరుమల బాలసుబ్బమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త అన్నా రాంబాబు శనివారం నాగెళ్ళముడుపు గ్రామానికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు చెప్పిన విధంగా మందులు వాడి జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. అన్నా రాంబాబు వెంట మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, నాయకులు సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.




## వాసవి విద్యా నికేతన్ లో శక్తి టీం వారి శిక్షణ

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 22): స్థానిక వాసవి విద్యా నికేతన్ డైరెక్టర్ ప్రిన్సిపల్ కే.రంగయ్య ఆధ్వర్యంలో ఎస్పె డా. రాజమోహన్ ఆదేశాల మేరకు పావని, కరాటే మాస్టర్ మారం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ల పర్యవేక్షణలో శక్తి టీం వారు వాసవి విద్యా నికేతన్ విద్యార్థినులకు ఆత్మరక్షణ పై శనివారం శిక్షణ ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవాలో శ్రీనివాస్ రెడ్డి తర్ఫీదు ఇచ్చారు అదేవిధంగా సుమారు 40 మందికి పైగా మహిళా ఉపాధ్యాయినులకు ఎస్ ఓ ఎస్ యాప్ డౌన్లోడ్ చేయించి అందులో ఉన్న అత్యవసరమైన నంబర్లు 112, 181, సైబర్ క్రైమ్ నేరాలకు 1930, 24 గంటలు అందుబాటులో ఉండే 1098 లకు ఏ విధంగా కంప్లైంట్ ఇవ్వాలో పోలీస్ సిబ్బంది పావని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ కే రంగయ్య మాట్లాడుతూ ఇటువంటి శిక్షణను మహిళా సిబ్బందికి, విద్యార్థినులకు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరిక్షన్ బాబుకు ధన్యవాదాలు తెలిపిన కాటమరాజు గంగాభవాని కమిటీ సభ్యులు



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 22): కాటమరాజు తిరునాళ్ళ సందర్భంగా దేవస్థానం వద్ద 30 విద్యుత్ స్తంభాలను, కరెంటు లైన్లు వేయించి, వివిధ శాఖల అధికారులతో మాట్లాడి చేయవలసిన అన్ని ఏర్పాట్ల గురించి తాను చర్చిస్తానని ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ ఎరిక్షన్ బాబు ను కాటమరాజు గంగాభవాని కమిటీ సభ్యులు శనివారం దేవరాజు గట్టు జంక్షన్ లో కలిసి వారిని అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు. మార్చి నెల 29 వ తేదీ జరగనున్న శ్రీ వేణుతల కాటమరాజు గంగా భవాని దేవతల తిరుణాల కు ఎరిక్షన్ బాబును కమిటీ సభ్యులు ఆహ్వానించారు. తనకు ఎంతో ఇష్ట దైవమైన శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవతల తిరుణాలకు తప్పకుండా వస్తానుఅని వారు హామి ఇచ్చారు అని కమిటీ సభ్యులు తెలియజేశారు. నీటి వసతి, పోలీసు బందోబస్తు గురించి వివిధ శాఖల వారిచే ఏర్పాటు చేయించవలసిన పలు కార్యక్రమాల గురించి ఇన్చార్జి కి ఆలయ కమిటీ బాధ్యులు పీఎల్పీ యాదవ్ తెలియపరిచారు. అందరూ అధికారుల సమన్వయంతో తిరుణాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ఆలయ కమిటీ ముఖ్యులు గుమ్మా గంగరాజు యాదవ్, ఎరిక్షన్ బాబు ను కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జిని కలిసిన వారిలో ఆలయ కమిటీ కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ బాధ్యతలు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, రియల్ ఎస్టేట్, ఆలయ కమిటీ బాధ్యులు కాయకాకుల శ్రీనివాస్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, గుమ్మ ఎల్లయ్య యాదవ్, గుమ్మ ఆంజనేయులు యాదవ్ తదితరులు ఉన్నారు.

## షీరోస్ 256 ఏకపాత్రాభినయం పోటీల నిర్వహణ



అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 22): సమాజంలో వివిధ రంగాలలో తమదైన ప్రత్యేక మైన శైలితో తమకంటూ ఓ స్థానం సృష్టించుకున్న ధీరవనితల యొక్క స్ఫూర్తివంతమైన జీవితాలను పరిచయం చేస్తూ అమెరికా లోని ఎన్ ఆర్ ఐ డా.జాస్తి శివరామ కృష్ణ,అయ్యల సోమయాజుల అహల రచించిన షీరోస్ -256 లోని పాత్రల ఏకపాత్రాభినయాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చెన్నారెడ్డి పల్లె నందు 26 మంది విద్యార్థినులు 26 పాత్రలను ఎన్నుకొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాసరావు షీరోస్ జీవితాలను చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమ సమన్వయ కర్త ఒ.వి రవిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చక్కని అభినివేశం తో ఆకట్టుకున్న విద్యార్థినుల ప్రతిభను చూసి పుస్తక రచయిత శివ అభినందించారని,మీ జీవితాల్లో మీరు కూడా ఎన్నుకున్న రంగాలలో మీ ముద్రను వేసి షీరోలుగా ఎదగండి అని, పుస్తకం పూర్తిగా చదివి వారి ఆశయాలను, కృషి పట్టుదల లను స్ఫూర్తిగా తీసుకొని ప్రేరణ పొందండి అని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ ను ప్రదర్శించిన సాయి మానస, శ్రీ దివ్య,గాయత్రి లకు షీరోస్ పుస్తకాన్ని, విద్యార్థినులందరికి ప్రశంసా పత్రాలను మహిళా ఉపాధ్యాయులు జి.శోభారాణి, వి. వి. హెచ్ హేమలత, బి.సుజాత, డి.హేమలత లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఒ.నరసింహారావు, పి. కోటి మోహన్, ఎ. శంకర్ రెడ్డి, ఎస్. కిషోర్, ఆర్. అచ్చయ్య లు పాల్గొని విద్యార్థినులను అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# ఫోక్సో చట్టాలపై అవగాహన అవసరం





## - న్యాయ విజ్ఞాన సదస్సు లో సివిల్ జడ్జి దేవేంద్ర రెడ్డి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 22): న్యాయ విజ్ఞాన సేవలను సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి దేవేంద్ర రెడ్డి, సహాయ న్యాయవాది ఉష శ్రీ అన్నారు. శనివారం పెద్దారవీడు ఎంపీడీవో కార్యాలయంలో మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లకు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ సెక్స్ వల్ అఫెక్షన్ యాక్ట్ మీద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఫోక్సో యాక్ట్ చట్టం 2012 లో అమలులోకి వచ్చిందని, ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలబాలికలపై లైంగిక దాడులు జరిగితే సంబంధించిన నేరస్తుల మీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దర్యాప్తు మొత్తం 1 సం.లోపు పూర్తయి నేరస్తులకు శిక్షలు పడతాయని, ఈ చట్టం ద్వారా జీవిత ఖైదీ విధించడం జరుగుతుందని, మహిళా పోలీస్ అధికారి చేత దర్యాప్తు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ చట్టంపై అవగాహన పెంచుకొని వినియోగించు కోవాలని సీనియర్ సివిల్ జడ్జి దేవేంద్ర రెడ్డి తెలిపారు. సహాయ న్యాయవాది ఉష శ్రీ మాట్లాడుతూ చదువు, విజ్ఞానం పెంచుకోవడం తో పాటు బాలికలకు సమాజంలో ఎదురయ్యే సమస్యలు, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో జాన్ సుందరం, ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ పల్లెలో ప్రతీ వ్యక్తికి న్యాయ విజ్ఞానం అందజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. న్యాయ సేవా సంస్థ ద్వారా ప్రజలకు న్యాయం త్వరితగతిన అందుతుందని అన్నారు.ఫోక్సో చట్టాలపై న్యాయ సహాయం కావాల్సిన వారు న్యాయ సేవాధికార సంస్థలోని న్యాయవాదులను కలిస్తే వారికి సూచనలు, సలహాలు ఇస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ కడియం రామయ్య యాదవ్ , ఎంపీడీవో జాన్ సుందరం, ఎస్ఐ అనిల్ కుమార్ ,వెలుగు ఏపిఎం క్రూపమ్మ, ఎంపీడీవో కార్యాలయా సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన అంగన్వాడి కార్యకర్తల శిక్షణ కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 22): యర్రగొండపాలెం లోని అంబేద్కర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పోషన్ బి పడాయి బి శిక్షణా కార్యక్రమాలు శనివారం తో ముగిశాయి. 3 వ రోజు శిక్షణ లో 141 మంది కార్యకర్తల కు ప్రత్యేక అవసరాల పిల్లల గురించి వారికి అందించవలసిన సహాయ సహకారాలు గురించి వారు మిగతా పిల్లలతో కలిసి ఆటపాటలతో చక్కగా విద్య అభ్యసించే విధంగా ఏ విధమైన సూచనలు పాటించాలి, దివ్యాంగుల చట్టం-2016 గురించి దానిలో వివరించిన 21 రకాల వైకల్యాల గురించి సిడిపిఓ ఎం పద్మావతి విపులముగా వివరించడం జరిగింది. అదే విధంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య ఏ విధంగా జరుగుతుంది వాళ్లు ఏమేమి విధి విధానాలు పాటిస్తున్నారు. స్నేహపూర్వక వాతావరణం లో పిల్లల అభివృద్ధి జరగాలని ప్రతి గ్రామంలో బాల పంచాయతీ ఏర్పాటు చేయాలని కమ్యూనిటీ భాగస్వామ్యం పెంచాలని పిల్లలకి నిర్వహించవలసిన నిరంతర సమగ్ర మూల్యాంకనం గురించి వివరించడం జరిగింది. ఈ అంగన్వాడి కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ ఎం పద్మావతి, సూపర్వైజర్ లు కెవి సుబ్బమ్మ, ఎన్ శివలక్ష్మి, మరియ కుమారి, హైమావతి ప్రధమ జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రావు లు పాల్గొన్నారు.

# ప్రతి నీటిబొట్టు ను ఒడిసి పట్టాలి



## - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 22): మండలం లోని గోగులదిన్నె గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఫారం పాండ్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కాపురం మండలమునకు 260 ఫారం పాండ్ గుంతలు మంజూరయ్యాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఫారం పాండ్ గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

రైతులు వర్షాకాలంలో ప్రతి వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని ఈ ఫారం ఫండ్ గుంతలతో అది సాధ్యమవుతుందని అన్నారు.తద్వారా రైతులు తమ పొలాలలో భూగర్భ జలాలు పెరుగుతాయని బోర్లకు పుష్కలంగా నీరు అందించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, నాయకులు మొద్దు వెంకటరెడ్డి, కాశి రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెలుగొండ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు



అగ్ని న్యూస్,కొనకనమిట్ల (మార్చి 22): వెలుగొండ వెంకటేశ్వర స్వామి, అమ్మవార్లను శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయ లక్ష్మి తదితరులు దర్శించుకున్నారు. స్వామివారి దర్శన అనంతరం దేవస్థాన ఈవో ఈదుల చెన్న కేశవ రెడ్డి, వేద పండితులచే స్వామివారి ఆశీర్వాదములు ఇప్పించారు ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు కాశి రెడ్డి, బిజెపి కొనకనమిట్ల అధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి,పొదిలి మండలాధ్యక్షులు యుద్ధం మహేష్ నాయుడు,మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జి సతీష్, కొనకనమిట్ల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## గ్రామాల పరిశుభ్రతలో క్లాప్ మిత్రలు, హరిత రాయబారులు భాగస్వామ్యం కావాలి








అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 22): గ్రామాల పరిశుభ్రతలో క్లాప్ మిత్రలు,హరిత రాయబారులు భాగస్వామ్యం కావాలని డివిజనల్ పంచాయతీ అధికారి వై భాగ్యవతి తెలిపారు. రాష్ట్ర పంచాయతీ కమిషనర్ ఆదేశాలను అనుసరించి మార్కాపురం మండలం పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు,గ్రీన్ అంబాసిడర్లకు ఎల్టిసి ట్రైనింగ్ రాయవరం నందు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, పంచాయతీలలో పరిశుభ్రంగా ఉంచడం,క్లోరినేషన్ వాటర్ ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచడం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం, ఉన్న వనరులతో ఏ విధంగా పంచాయతీలను అభివృద్ధి చేసుకోవడం ఇలాంటి విషయాలను విశదీకరించారు.




## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి**

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 22): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధిలో పయనించాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కోరారు. నియోజక వర్గంలోని మార్కాపురం, తర్లుపాడు కొనకనమిట్ల,పొదిలి మండలాలకు సంబంధించిన ఎస్సీ లబ్ధిదారులు 9 మందికి పీఎం అజయ్ ఉన్నతి పథకం ద్వారా 50 వేల రూపాయల సబ్సిడీతో కూడిన రుణాలకు సంబంధించిన 13 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఎస్సీ మహిళా సంఘాల లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ ఒంగోలు సుధాకర్, తర్లుపాడు ఏపీఎం పి రమేష్, మార్కాపురం ఏపిఎం డి. పిచ్చయ్య, కొనకనమిట్ల సిసి సాయిలు, పొదిలి సిసి వెంకట్ రెడ్డి,ఎల్సి నాగభూషణం, టీడీపీ మార్కాపురం మండల కన్వీనర్ రామాంజనేయ రెడ్డి, తర్లుపాడు మండల కన్వీనర్ చిన్నపరెడ్డి, గోపీనాథ్, సీసీ వి. నాగయ్య, మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కమలా హైస్కూల్ (సి బి ఎస్ ఈ) నందు అట్టహాసంగా

# ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక






అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి22):స్థానిక కమలా హైస్కూల్ (సి బి ఎస్ ఈ) మార్కాపురం నందు ప్రీ ప్రైమరీ విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలా విద్యా సంస్థల కరస్పాండెంట్ .పి పవన్ కుమార్, సింధుజ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి.పవన్ కుమార్ మాట్లాడుతూ అందరు తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం కలలు కనాలని ఉన్నత శిఖరాలలో వారిని నిలబెట్టడానికి ప్రీ ప్రైమరీ నుంచే వారిని సిద్ధం చేయాలని సూచించారు. కమలా విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ పి.సిందుజ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వున్న పరిస్థితులను గమనించి నైపుణ్యాధారిత విద్య యొక్క ఆవశ్యకతను తెలుసుకొని ఈ తరం విద్యార్థులకు అవసరమైన విద్యను అందించాలని సూచించారు.కమలా హైస్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వరూప్ రంజన్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో ఇది పునాది దశ అని ఈ దశలో ఆటల ఆధారిత విద్య, కార్యకలాపాల ఆధారిత విద్య అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు చాలా ఆసక్తిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 9 మంది మట్కా జూదరుల అరెస్ట్



అగ్ని న్యూస్,కంభం (మార్చి 22): స్థానిక బస్టాండ్ సెంటర్ నందు శనివారం 9 మంది మట్కా ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి పైన కేసు నమోదు చేసినట్లు కంభం ఎస్సై బి.నరసింహారావు తెలిపారు. వారి లో కొంతమంది ప్రెస్ వాళ్లు కూడా ఉన్నారని, కంభం మండలంలో ఎవరైనా మట్కా గాని, పేకాట గాని,క్రికెట్ బెట్టింగ్ లు గాని ఆడినట్లయితే వారందరి పైన కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్సై హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం తెలిసిన యెడల మాకు తెలియపరిస్తే వారందరి పైన కఠిన చర్యలు తీసుకుంటామని సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై నరసింహ రావు తెలిపారు.

# ఘనంగా మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి

### - దివ్యాంగులకు 40 స్కూటీ లను అందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అగ్ని న్యూస్,అద్దంకి (మార్చి 22): విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పెదనాన్న మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి వేడుకలు అద్దంకి నియోజకవర్గం లో శనివారం ఘనంగా జరిగాయి. తొలుత యద్దనపూడి గ్రామానికి చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానికంగా ఉన్న పెదనాన్న హనుమంతరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అద్దంకి చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అద్దంకి పురపాలక సంఘం కార్యాలయంలో గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతలు ఎస్ ఆర్ ఆర్, అసిస్టెంట్ ఇండియా సంస్థల సహాయ సహకారాలతో సేకరించిన సుమారు 40 త్రిచక్ర స్కూటీ లను దివ్యాంగులకు మంత్రి గొట్టిపాటి అందించారు. అనంతరం లబ్ధిదారులైన 17 మంది కి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. దివ్యాంగులకు స్కూటీలు అందించడానికి ముందుకు వచ్చి, అద్దంకి నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేసే కార్యక్రమంలో భాగమైనందుకు దాతలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. అద్దంకి అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభ పరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గతంలో కూడా సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి గుర్తు చేశారు. నియోజకవర్గంలోని చాలా ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చకచకా జరుగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 9 కమిటీ హాల్ లో నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఏడాదికి మరో 10 కమ్యూనిటీ హాల్ లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు.దాతల సహకారంతో అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థినికి ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అద్దంకి నియోజకవర్గంలో వ్యాపారులు వ్యాపారం చేసే పరిస్థితులు లేవని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యాపారులకు అండగా నిలుస్తోందని తెలిపారు. స్థానికంగా ఉండే యువతకు ఉపాధి కల్పించేందుకు ఎవరు ముందుకు వచ్చిన వారికి మద్దతు ఇచ్చి ప్రోత్సహిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం ప్రజా వేదిక నిర్వహించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నియోజక వర్గంలో కొంత మంది దీపం పథకం లబ్ధిదారులకు సబ్సిడీ అందడం లేదు అనే విషయాన్ని మంత్రి గొట్టిపాటి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సచివాలయం ఉద్యోగులతో చర్చించి ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సబ్సిడీ అందేలా ఆదేశాలు జారీ చేశారు.



# నీటి సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



**- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**

అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి 22): ప్రతీ నీటి బొట్టు చాలా విలువైనదని, నీటి బొట్టును వృధా చేయడమంటే భవిష్యత్తును కోల్పోవడమేనని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు మండలం తిమ్మాపురం గ్రామంలో పలు ఇంకుడు గుంతలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ నీరు లేదంటే సమస్త జీవరాశుల మనుగడ లేదని,కనుక ప్రతి నీటి బొట్టును దాచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు నీటిని ఆదా చేసే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని, నీటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, పంచాయతీరాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఎండీవో రమణారెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, తెలుగుదేశం సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లో నీటి కుంటలు రైతుకు ఉపయోగం



**- సేద్యపు నీటి కుంటను ప్రారంభించిన టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 22): మండలంలోని దేవరాజుగాట్టు పంచాయతీ శివాపురం గ్రామం వద్ద మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సేద్యపు నీటి కుంట (ఫారం పాండ్) ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో ఈ నీటి కుంటలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అవసరమైన రైతులు ప్రతి ఒక్కరూ నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, మాజీ మండల టిడిపి అధ్యక్షులు గొట్టం శ్రీనివాస రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకులు గుమ్మ గంగరాజు, పెద్దారవీడు మండల టిడిపి అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు నాసర్ రెడ్డి, సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో జాన్ సుందరం, ఉపాధి హామీ ఇంచార్జ్ ఏపీవో మంత్రు నాయక్, ఐటీ డిపి అధ్యక్షులు నక్క శీను, మండల తెలుగు యువత అధ్యక్షులు పాముల పోలురాజు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు తిరుమలరెడ్డి వెంకట రెడ్డి, జిల్లా బీసీ సెల్ నాయకులు తోకల ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీ వల కి చిక్కిన ప్రిన్సిపల్



అగ్ని న్యూస్, ఒంగోలు (మార్చి 22): చీమకుర్తి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో పడ్డారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి జీతం బిల్లు పెట్టేందుకు లంచం డిమాండ్ చేసిన ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ ను ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. రు. 17,500 లంచం తీసుకుంటుండగా ప్రవీణ్ కుమార్ ని ఏసిబి అధికారులు పట్టుకుని విచారణ చేపట్టారు.

# పాము లకు పురుడు పోసిన అటవీశాఖ అధికారులు




అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 22): రెండు పాములు, 80 పాము పిల్లలకు జన్మనిచ్చిన సంఘటన మార్కాపురంలో చోటు చేసుకున్నది. పట్టణ శివారులో రెండు పాములు 120 గుడ్లు పెట్టి ఉండటాన్ని చూసి, స్థానికులు స్నేక్ క్యాచర్ నిరంజన్ కు సమాచారం ఇచ్చారు. పాములను గుడ్లతో పాటు,అటవీశాఖ కార్యాలయం లోని గదిలో భద్రపరిచి ఈ రెండు పాములకు చెందిన 120గుడ్లను వేరు వేరుగా రెండు డబ్బాల్లో ఇసుకలో కప్పి పెట్టి పొదిగించారు. రికార్డు స్థాయిలో రెండు పాములకు చెందిన గుడ్ల నుండి పొదిగిన 80 పాము పిల్లలు బయటకు వచ్చాయి. ఇవి అన్ని బ్రతికి సురక్షితంగా ఉండటంతో సమీప అటవీ ప్రాంతంలో వాటిని వదిలి పెట్టినట్లు నిరంజన్ తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)